# హాయమ్మ హాయీ నా పాపాయి

## శ్రీమతి లంక లలిత గారి సౌజన్యంతో

ఇది రావు బాలసరస్వతి గారి పాట అని ఆవిడ తెలియచేస్తున్నారు

హాయమ్మ హాయీ నా పాపాయి
హాయమ్మ హాయీ నా పాపాయి
హాయమ్మ హాయీ నా పాపాయి
మా ఇంటి దీపానివే

ఓ ముద్దు చిలుకా ముత్యాల మొలకా
నా పుణ్యఫలమీవె ఓ వెల్గు రేఖా
మా తల్లి జాబిల్లి ఓ కల్పవల్లీ || హాయమ్మ ||

కలలోన ఇలలోన నా వేల్పువమ్మా
మదిలోన వెతలన్ని మరపింతువమ్మా
మధురాశలేవేవొ మసలింతువమ్మా
బంగారు బొమ్మా బంగారు బొమ్మా || హాయమ్మ ||